

## రేవంత్ రెడ్డి దిగజారుడు మాటలు మానుకో

3లో

Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 200
సంచిక : 300
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఆదివారం, జులై 12, 2026

# గోవిం"దు"డి నామాలు

**-రోడ్డుపై వాహనాలు పార్కింగ్**

**-మార్ట్ ముసుగు లో "భార్" గ వైన్ షాప్ లు**

**టి మీడియా, జులై11, , ఖమ్మం:** 24ఇ7 అధిక ధరలకుఅమ్మకాలు,రెస్టారెంట్ ముసుగులో ఉదయం 6 గంటలకు బార్ స్టార్ట్, రేకుల షెడ్డు పక్క నిర్మాణం అంటూ లైసెన్స్ లో వివరాలు.ఖమ్మం స్టేషన్ రోడ్ లో ఆక్స్ ఫొర్డ్ స్కూల్ ఎదురుగా భాలాజీ భార్,మున్సిపల్ రికార్డు ల్లో రెండు అసెస్ మేంట్ నెంబర్ లు ఉన్న నిర్మణం లో ముస్తఫానగర్ బార్, యూ టర్న్ అనుకోని నడి వరకు వాహనాలు పార్కింగ్.ప్రశ్న వేస్తే పెద్ద ఫైట్.ఖమ్మం నగరం లో నడుస్తున్న గోవిందుడి మద్యం సిండి కేట్ దందాకు అడ్డు అదుపు లేదు.ఎక్సయిస్ అదాయానికి భారీగా గండి కొడుతున్న ఇతను ఇటీవలే సిండి కేట్ తయారు చేసినట్లు తెలిసింది.నిబంధనలు అతిక్రమణ,ప్రభుత్వ అదాయానికి గండి, అధిక ధరలు కు అనది కార కౌంటర్లు విక్రయం ప్రధాన ఏజండా గ సిండి కేట్ సమావేశం నడిపి నట్లు తెలిసింది.14 (భీనామి )లైసెన్స్ లు పొందిన ఇతను.సామ్రాజ్య విస్తరణ లో భాగంగా మరికొన్ని ఇటీవల వశం చేసుకొన్నట్లు అరోపణ లు ఉన్నాయి.

**నకిలీ ఇంటి నెంబర్ లు**

నగరం లోని కొన్ని వైన్,బార్ లైసెన్స్ ల్లో పేర్కొన్న ఇంటి నెంబర్ లు కు ప్రస్తుతం దుకాణా లు ఉన్న స్థలాలు



ప్రాంతాలు కు అసలు సమందం లేదు.

**నడి రోడ్డు పై వాహనాలు**

మద్యం త్రాగిన మందు బాబులకు, మద్యం షాపులు నడిపే వైన్, బార్ షాపులకు నియమాలు వర్తించవా లేక ఖమ్మం లో వారికీ ఏమైనా ప్రత్యేక అనుమతులు ఉన్నాయా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మందు బాబులకు, బార్, వైన్ షాపుల యజమానులకు ట్రాఫిక్ తో కానీ, సమాజం తో కానీ సంబంధం లేదు, వారికి ఏదో ప్రత్యేకమైన అనుమతులు ఉన్నట్టు వారి వైఖరి ఉంది. శనివారం రాత్రి 10:30 సమయంలో ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్లోని ఒక బార్ షాపు వద్ద ఒక కారు వచ్చి గొల్లగూడెం రోడ్డు కి వెళ్లే రహదారిపై అడ్డంగా నిలిపారు. కారులోని ఒకరు బార్ షాప్ లోకి మద్యం తెచ్చుకునేందుకు వెళ్లారు. డ్రైవింగ్ చేసే వ్యక్తి కారులోనే ఉన్నారు, కానీ ఆయన ఫుల్లుగా మద్యం సేవించి వున్నారు. కారు డెక్కు ఫుల్లుగా సౌండు పెట్టుకుని డ్రైవింగ్ సీట్లో కూర్చుని కొద్దిసేపు చిందులు వేశారు ఆ తరువాత నడిరోడ్డు మీదకి వచ్చి ఇంకొద్దిసేపు చిందులు వేశారు. వారి వాహనం గొల్లగూడెం రోడ్డుకి వెళ్లే రహదారికి మధ్యలో అడ్డంగా నిలిపారు. ఆ సమయంలో గొల్లగూడెం రోడ్డు కి వెళ్లే వారు వచ్చి హారన్ లు కొట్టిన ఆ కారు యజమాని మాత్రం అక్కడే ఉండి చిందులేస్తున్నారు తప్పించి వాహనాన్ని పక్కన తీయలేదు. బార్ షాపుకు సంబంధించిన సెక్యూరిటీ గార్డు కారు యజమానిని పక్కకి తీయవలసిందిగా కోరారు కానీ ఆ కార్ యజమాని మాత్రం ఆ సెక్యూరిటీ గార్డ్ ని ఏమాత్రం పట్టించుకోలేదు. గొల్లగూడెం రోడ్డు వెళ్ళవలసిన వారు హారన్ సౌండ్ చేసినా ఆ కార్ యజమాని కారు ప్రక్కకు తీయలేదు. దీంతో ఎందుకు వారితో గొడవ అనుకున్నారు ఏమో కానీ వారే పక్క నుంచి ఇబ్బంది పడుతూ వెళ్లిపోయారు. మరి కొందరు వేరే మార్గం ఎంచుకున్నారు. మందు బాబు మాత్రం కారును కొద్దిగా కూడా కార్ ని పక్కకి




తీయలేదు. ఇదంతా గమనిస్తున్న ఖమ్మంలోని కొందరు ఏమంటున్నారంటే బార్, వైన్ షాపులు ఉన్న వారికీ, ఖమ్మంలో మద్యం సేవించిన వారికి ఏమన్నా ప్రత్యేక అనుమతులు ఉన్నాయా వీరిని పోలీసు వారు కానీ అటు ఎక్సైజ్ వారు కానీ ఏమీ అనరా అని అడుగుతున్నారు. పోలీసు వారు ఎక్సైజ్ వారు కలగజేసుకొని ఇటువంటి విపరీత ధోరణి ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకొని స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.( ఆదాయం కోసం అడ్డదారులు )

## డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారి**

**డాక్టర్ డి. రామారావు**

**టి మీడియా, జులై11, , ఖమ్మం:** 13వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నేపథ్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు శనివారం ఖమ్మం పట్టణంలోని కొత్తూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, జనాభా నియంత్రణ, తల్లి-శిశు ఆరోగ్యం, సమతుల్య కుటుంబ వ్యవస్థ, బాలికల ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అర్హులైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండాజోల్ మాత్రలు తీసుకోవాలని, దీనివల్ల నులిపురుగుల వల్ల కలిగే రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదలలో ఆటంకాలు వంటి సమస్యలను నివారించవచ్చని వివరించారు. వర్షాకాలం ప్రారంభమైనందున దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రత్యేక అప్రమత్తత అవసరమని తెలిపారు. ముఖ్యంగా డెంగ్యూ నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీటి నిల్వ పాత్రలను తరచూ శుభ్రపరచాలని, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ప్లాస్టిక్



డబ్బాలు, కూలర్లలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే స్వీయ వైద్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.అనంతరం పాఠశాల వంటగదిని పరిశీలించి, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, వంట పాత్రల శుభ్రత, ఆహార నిల్వ విధానాలను తనిఖీ చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషకాహారం అందించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా హెచ్‌పీవీ టీకా యొక్క ప్రాముఖ్యతను వివరించిన డాక్టర్ డి. రామారావు, అర్హులైన బాలికలు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకా తీసుకోవాలని, ఈ టీకా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తమ కుమార్తెలకు టీకా వేయించాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులను సబ్బుతో తరచుగా కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఆరోగ్యకరమైన

2లో




## కాంగ్రెస్ ప్రభుత్వానికి డెడ్ లైన్

**-విధించిన కల్వకుంట్ల కవిత**

**టీ మీడియా ,జులై 11 , సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని సింగరేణి జేవీఆర్ ఓపెన్ కాస్ట్ గని వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ నాయకురాలు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన సింగరేణి 'బాయిబాట' ముగింపు కార్యక్రమం సందర్భంగా ఈ హైడ్రామా చోటుచేసుకుంది. భద్రతా కారణాల దృష్ట్యా కవితను గని లోపలికి అనుమతించలేమంటూ సింగరేణి అధికారులు, పోలీసులు ఆమెను గేటు వద్దే అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కవిత, తన పార్టీ శ్రేణులతో కలిసి పోలీసుల బారికేడ్లను, గేట్లను నెట్టుకుంటూ లోపలికి దూసుకెళ్లారు. గని ప్రాంగణంలోనే కార్మికులతో ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో కవరేజ్ కోసం వెళ్లిన మీడియా ప్రతినిధులను సింగరేణి భద్రతా సిబ్బంది లోపలికి అనుమతించకపోవడంతో అక్కడ కాసేపు నెట్టులాట జరిగింది. పరిస్థితిని అదుపు చేయడానికి పోలీసులు భారీగా మోహరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్మిక సదస్సులో కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్

2లో



# రేవంత్ రెడ్డి దిగజారుడు మాటలు మానుకో

**బీఆర్ఎస్ కాలి గోటినికూడా తాకలేవు**

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**టీ మీడియా ,జులై 11 , ఖమ్మం:** వ్యక్తిగత దూషణలు, వ్యక్తిత్వ హననమే సీఎం రేవంత్ ఎజెండా అని, సీఎం అయ్యి ఉండి దిగజారుడు మాటలు మాట్లాడటం సిగ్గు చేటని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధ్వజమెత్తారు. శనివారం ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. రోడ్డు ప్రమాదంలో జరిగిన దుర్ఘటన ఘటనలో నేను నా కన్ను కోల్పోయాను అని చెప్పారు. గతంలోనూ సీఎం రేవంత్ ఇలాగే కించపరిచారని, హామీలను నెరవేర్చేందుకు మీకు ఏ అంగ వైకల్యం అడ్డు వచ్చింది అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని తప్పుబట్టారు.నాకు ఉన్న ఒక్క కన్ను తోనే ఎంత పెద్ద గొప్పగా పని చేశానో ఎంత అభివృద్ధి చేశానో ప్రజలకు తెలుసు, మంత్రిగా నేను ఒక్క కంటితో చేసిన పని ఇప్పుడు ఉన్న ముగ్గురు మంత్రులు 6 కళ్లతో ఏం చేశారని ప్రశ్నించారు. నా మీద సీఎం, మంత్రులకు ఉన్న కక్ష తీర్చుకుంటారని, విషయ పరిజ్ఞానం లేక ముఖ్యమంత్రి స్థాయి మరిచి కన్ను లేదని పన్ను లేదని దిగజారి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. సీతారామ ప్రాజెక్టు కోసం కృషి చేశాను.. వ్యక్తిగత విమర్శలతో తాత్కాలికంగా సంతృప్తి పడతారు కానీ ఎల్లకాలం ఉండదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయక డొంకతిరుగుడు మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.దేవుళ్ల మీద ఒట్టు పెట్టి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారని, రైతు భరోసా ను మూడు సీజన్లు ఎగవేశారు దాంతో పాటు 420 హామీల్లో ఏదీ సరిగ్గా అమలు చేయలేదన్నారు. మీరు విమర్శించిన నా ఒంటి కన్నుతో గోదావరి వరదలను పకడ్బందీగా సమీక్షించానని, ఎల్ నినో ప్రభావం ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు ను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరంలో నీరు పారుతుందని వాస్తవం.. నీరు వదలకుండా రైతులను నిండా ముంచుతున్నారని, కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుకి శ్రీకారం చుడితే నేనే తెచ్చానని మంత్రి తుమ్మల చెప్పుకుంటున్నారని అన్నారు. సీతారామ ప్రాజెక్టు కోసం 9 వేల కోట్లు ఖర్చు చేశాం మీరు ఖర్చు చేసింది పెద్దగా ఏం లేదని ఆరోపించారు.మీరు నెత్తిన చల్లుకుని నీళ్ల కేసీఆర్ చేసిన సీతారామ ప్రాజెక్టు కృషి వల్లనే, గోదావరిని కృష్ణా నదిలో కలపాలని ఏ నాయకుడు కృషి చేయలేదు.. కేసీఆర్ ఒక్కరే దానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. నీళ్ల దిగువకు పోతుంటే ఏపీ లో పట్టిసీమ ద్వారా చంద్రబాబు నీళ్లు ఎత్తి పోసుకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రయోజనాల పట్ల కనీస చిత్తశుద్ధి లేదన్నారు.

## డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలి

ఆహారపు అలవాట్లు అలవరుచుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి, పి హెచ్ సి ఎం వి పాలెం నుంచి మరియు హెచ్ఈఓ బద్రు ఆశాలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి డెడ్ లైన్

ప్రభుత్వానికి ఇంకా కేవలం వెయ్యి రోజుల గడువు మాత్రమే మిగిలి ఉందని ఆమె వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికుల చిరకాల డిమాండ్ అయిన డిపెండెంట్ ఉద్యోగాల (కారుణ్య నియామకాలు) భర్తీపై ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే తన స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ కాంగ్రెస్ సర్కార్ ఈ విషయమై స్పందించకపోతే, కార్మికుల హక్కుల సాధన కోసం ఈ నెల 20వ తేదీన హెచ్ఎంఎస్ (సమీా) కార్మిక సంఘం ఆధ్వర్యంలో తానే స్వయంగా సింగరేణి ప్రాంతంలో నిరాహార దీక్షకు కూర్చుంటానని కవిత డెడ్‌లైన్ విధించారు. కార్మికుల పొట్టగొట్టే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు.ఎస్.జానకి మృతి పట్ల ఎంపీ వద్దిరాజు సంతాపం టీ మీడియా ,జులై 11 , ఖమ్మం: సుప్రసిద్ధ సినీ గాయకురాలు ఎస్.జానకి మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం ప్రకటించారు.గానకోకిలగా పేరుగాంచిన ఆమె పలు భారతీయ భాషల్లో సుమారు 48 వేలకు పైగా పాటలు పాడి లక్షలమంది అభిమానాన్ని చూరగొన్నారని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.జానకి గాన మాధుర్యానికి గాను 4 జాతీయ,33 ఫిల్మ్ ఫేర్ పురస్కారాలు వరించాయని,ఆమె మృతితో భారతీయ సినీ పరిశ్రమ అద్భుతమైన గాయకురాలిని కోల్పోయిందని,ఆ లోటు పూడ్చలేనిదని ఆయన అన్నారు.స్వర్గీయ జానకి ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రీ ప్రైమరీ ఉద్యోగాల్లో.. పైరవీలకే పోస్టులు

**-అనర్హులకు కొలువులు**

**టీ మీడియా ,జులై 11 , ఖమ్మం:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో జరిగిన ప్రీ ప్రైమరీ టీచర్ నియామకాలు చూస్తే .మొత్తం మండలంలో కేవలం 3 పోస్టులు మాత్రమే వచ్చాయి. అర్హతలున్న వందలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ చివరకు ఈ 3 పోస్టులు కూడా "పైరవీ"కి బలయ్యాయి.

**అర్హురాలికి మోసం... అనర్హులకు కొలువులు**

బచ్చోడు గ్రామానికి చెందిన ఓ ఎస్.సి. మహిళ బి.ఎడ్, డి.ఎడ్ పూర్తి చేసింది. ప్రీ ప్రైమరీలో పని చేసిన అనుభవం సర్టిఫికెట్ కూడా ఉంది. పైగా రిజర్వేషన్ కూడా ఉంది. అయినా ఆమెకు ఉద్యోగం రాలేదు.మరి ఎవరికి వచ్చింది? కేవలం డిగ్రీ మాత్రమే చేసిన, ఎటువంటి టీచింగ్ అనుభవం లేని దీజ యాదవ కులస్తులకు ఈ పోస్టులు కట్టబెట్టారు. అది కూడా ఒకే కుటుంబానికి ఏకంగా 2 పోస్టులు ఇచ్చారు.

**పైరవీలు చేసి, పలుకుబడి ఉంటే చాలు..**

ఇందిరమ్మ ఇల్లు ం 2 ఉద్యోగాలు క్ష్మ ఒకే కుటుంబం.ఇక్కడితో ఆగలేదు ఈ అన్యాయం. పైరవీతో 2 ఉద్యోగాలు కొట్టేసిన ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కూడా కేటాయించినట్టు స్థానికంగా చర్చ జరుగుతుంది. ఒకవైపు అన్నీ ఉన్నవాళ్లకు అన్నీ... మరోవైపు అర్హతలున్న ఎస్.సి. మహిళకు మాత్రం "లేదు" అనే సమాధానం. ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే?

**మంత్రి నియోజకవర్గంలో పైరవీల హవా**


ఇది మరీ విడ్డూరం. ఈ తిరుమలాయపాలెం మండలం రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి గారి నియోజకవర్గంలోనే ఉంది.

"నా నియోజకవర్గంలో పైరవీలకు తావు లేదు" అని మంత్రి గారు అనేక సార్లు చెప్పారు. మరి ఆయన కళ్ల ముందే, ఆయన నియోజకవర్గంలోనే ఇంత పెద్ద ఎత్తున పైరవీలు జరుగుతుంటే ప్రోత్సహించింది ఎవరు?

అధికారులు పట్టించుకోవడం లేదా? లేక పైనుంచి ఒత్తిడి ఉందా? అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి.

**ప్రశ్నిస్తున్న నిరుద్యోగులు**

బి.ఎడ్, డి.ఎడ్ చేసి, అనుభవం ఉండి, రిజర్వేషన్ ఉండి కూడా మాకు అన్యాయం జరిగింది. కేవలం డిగ్రీ చేసిన వారికి పైరవీతో ఉద్యోగాలు ఇచ్చారు. ఇది ఏ రకమైన న్యాయం?" అని బాధిత మహిళ



కన్నీరు పెట్టుకుంది.ప్రీ ప్రైమరీ అంటూ పైరవీలకే కట్టబెట్టేదాన్ని ఈ ప్రభుత్వం అంటారా? అన్నీ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు కూడా ప్రభుత్వంలో అన్యాయమేనా?" అని నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**వెంటనే విచారణ జరపాలి**

ప్రభుత్వం వెంటనే ఈ నియామకాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి. అనర్హులను తొలగించి, అర్హులకు న్యాయం చేయాలి.

"ప్రజా ప్రభుత్వం" అని చెప్పుకుంటున్నప్పుడు ప్రతి చోట పైరవీలకు స్థానం ఉండకూడదు. లేకుంటే ప్రజలు తిరుగుబాటు చేసే రోజు దూరంలో లేదు.

# పల్లె ప్రగతి బాట.. పేదలకు అండ

**- మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన**

**-రూ. 4.38 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**



**టి మీడియా, జులై11, ఖమ్మం రూరల్/తిరుమలాయపాలెం:** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని, సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి నిరుపేదకూ పారదర్శకంగా అందిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. సుమారు రూ. 4.38 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు మౌలిక వసతుల పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ సాయాన్ని అందజేశారు.ఖమ్మం రూరల్ మండలం ఆరేకోడు గ్రామంలో రూ. 2.24 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఆరేకోడు తండా నుంచి కాచిరాజుగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆరేకోడు తండా గ్రామంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిధులతో గ్రామీణుల తాగునీటి అవసరాల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఇదే వేదికపై గ్రామానికి చెందిన 20 మంది నిరుపేద నివాస రహితులకు ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతింటి కల నెరవేర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటునందిస్తుందని భరోసా ఇచ్చారు.తిరుమలాయపాలెం మండలం రమణ తండా గ్రామంలో రమణతండా నుంచి ట్యాంక్ బండ్ మీదుగా ములకలపల్లి - తిరుమలాయపాలెం బీటీ రోడ్డు వరకు రూ. 1.94 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న లింక్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని పేర్కొంటూ, మండల పరిధిలోని 19 మంది లబ్ధిదారులకు సంబంధించిన చెక్కులను అందజేశారు. అదేవిధంగా అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్న 77 మంది లబ్ధిదారులకు రూ. 24.67 లక్షల మొత్తం విలువ కలిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఈ సందర్భంగా మంత్రి పంపిణీ చేశారు.కొక్కిరేణి గ్రామంలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. మౌలిక వసతుల కల్పనలో రాజీ పడే ప్రసక్తే లేదని, ప్రతి పనిలోనూ నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నిధుల కొరత లేకుండా చూస్తామని, కాంట్రాక్టర్లు నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథమే సమాజ మార్పుకు మార్గం

**- డా.యలమంచిలి రవీంద్రనాథ్**

**టి మీడియా, జులై11, , ఖమ్మం:** ప్రస్తుతం అంతర్జాతీయంగా,దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ,ఆర్థిక,సామాజిక పరిస్థితులను సరిగ్గా అర్థం చేసుకోవాలంటే లోతైన అధ్యయనం,వర్గ విశ్లేషణ తప్పనిసరి అని ప్రముఖ వైద్యులు డా.యలమంచిలి రవీంద్రనాథ్ అన్నారు. ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగిన సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా సెంటర్ శాఖల సభ్యుల శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల,కార్పొరేట్ అనుకూల విధానాలు,కార్మిక చట్టాల నిర్వీర్యం వంటి సమస్యలు యాదృచ్ఛికంగా రాలేదని వీటి వెనుక ఉన్న నవ ఉదారవాద ఆర్థిక విధానాలను అధ్యయనం చేయకుండా పరిష్కారం సాధ్యం కాదు అన్నారు.నిజమైన సమస్యల నుండి మళ్లించడానికి కుట్రపూరితంగా రెచ్చగొడుతున్న కుల,మత రాజకీయాల స్వభావాన్ని అర్థం చేసుకోవాలి అని హెచ్చరించారు.చరిత్ర,సమాజ శాస్త్రం ద్వారానే దీనిని ఎదుర్కోవచ్చని అన్నారు.కార్మికులు,రైతులు, విద్యార్థులు,మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలంటే మొదట సరైన అవగాహన ఉండాలని అందుకే అధ్యయన తరగతులు,చర్చలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావుమాట్లాడుతూప్రభుత్వాలుచేస్తున్నప్రచారాన్నిగుడ్డిగానమ్మకుండా,గణాంకాలను,విధానాలను,ప్రపంచ అనుభవాలను పోల్చి చూసి అధ్యయనం చేస్తేనే వాస్తవం బయటకు వస్తుందని,సిపిఎం ఎప్పుడూ అధ్యయనం–ఆచరణ




అనే సూత్రాన్ని నమ్ముతూ. అదే మార్గంలో ప్రజలను చైతన్యపరుస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, విద్యావేత్తలు ఎల్.వి.రావు,బోడపట్ల రవీందర్,మల్లెంపాటి వీరభద్రం,బండారు రమేష్,పారుపల్లి రఘాన్సీ,బి.రాజేశ్వరరావు,వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్

**టీ మీడియా ,జులై 11 ,కల్లూరు,:** కల్లూరు పట్టణానికి చెందిన కొంతమంది రోడ్డు ప్రమాదంలో గాయపడిన నేపథ్యంలో,సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో స్వయంగా తెలుసుకున్నారు.గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని ప్రభుత్వ వైద్యులకు ఆమె సూచించారు. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ,సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు,కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు,పట్టణ అధ్యక్షులు ఉస్మాన్‌తో పాటు మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతు ఆశీర్వాద సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్

**టీ మీడియా ,జులై 11 ,ఖమ్మం:** చింతకాని మండలం జగన్నాధపురం -- మత్కేపల్లి క్రాస్ రోడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న రైతు ఆశీర్వాద సభను ఘనవిజయం చేసిన జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్, జిల్లా అధికార యంత్రాంగం, ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగ సోదర సోదరీమణులకు, జిల్లాకాంగ్రెస్ నాయకులకు, బ్లాక్, మండల, పట్టణ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, సభ విజయవంతానికి సహకరించిన ప్రజలందరికీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రైతు ఆశీర్వాద సభకు రైతులు, ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు విశేషంగా తరలివచ్చి విజయవంతం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. సభ నిర్వహణకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరి సేవలు అభినందనీయమని కొనియాడారు.అలాగే సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రివర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులందరికీ నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

## మౌంట్ ఫోర్ట్ హైస్కూల్లో ఇన్వెస్టిచర్ వేడుక



**టీ మీడియా ,జులై 11 ,ఖమ్మం:** త్రీ టౌన్ గుట్టల బజార్ లోని మౌంట్ ఫోర్ట్ హైస్కూల్లో ఇన్వెస్టిచర్ వేడుక శనివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో పాఠశాల విద్యార్థి నాయకులకు , వివిధ సంఘాల అధ్యక్షులకు, కార్యదర్శులకు, ఇతర బాధ్యతలు స్వీకరించే విద్యార్థులకు, ఒక నిర్దిష్ట హోదా, గుర్తింపు బ్యాడ్జీలు ప్రధానం చేశారు. ముఖ్య అతిథిగా బ్రదర్ సంతోష్ కుమార్ (ప్రిన్సిపాల్, సెయింట్ థెరీసా హై స్కూల్, రామకృష్ణ పురం) హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు తమ కొత్త పాత్రలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు.ఇన్వెస్టిచర్ వేడుకలో విద్యార్థి నాయకులు తమ బ్యాడ్జ్‌లను ధరించి , పాఠశాల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు . పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ ఈ వేడుక విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి మరియు పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతుంది . విద్యార్థులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని , చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొనాలని కోరారు .

# వేగవంతం గా సర్ ప్రక్రియ



**టీ మీడియా ,జులై 11 ,కూసుమంచి:** కూసుమంచి మండలంలోని 41 గ్రామపంచాయతీ పరిధిలో సర్ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుంది. ఈ ప్రక్రియ ప్రారంభమై ఇప్పటికే 17 రోజులు పూర్తయినందున, ఇంకా 13 రోజులు మాత్రమే సమయం ఉంది. అయితే క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాల్లో బి ఎల్ వో లు సర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. 2002 లో ఓటు కలిగిన ప్రతి వ్యక్తి నుంచి వారి వారసత్వపు వారితో క్రోడీకరిస్తూ జాబితాలో పేర్లను నమోదు చేస్తున్నారు. అయితే తమ ఓటును పదిలం చేసుకునేందుకు ,సర్ ప్రక్రియ నమోదు పత్రాన్ని పూర్తిచేసి ఇచ్చేందుకు, ఓటర్లు జంకుతున్నారు. తాము పత్రాన్ని పూర్తిచేస్తే తప్పిదం జరుగుతుందేమో అని భయంతో ఓటర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఓటు ఉంది ఉన్న నిరక్షరాశులు, మరికొందరు సర్ పత్రాలను క్షేత్రస్థాయిలోని బిఎల్వోలతో నమోదు చేయించుకుంటున్నారు. కూసుమంచి మండలంలోని మొత్తం 67 పోలింగ్ బూతు కేంద్రాల్లో సర్ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుంది .ఇప్పటికే మండల వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో బి ఎల్ లు సుమారు 60% నమోదు పూర్తి చేశారు. మండలంలోని 67 పోలింగ్ బూతు కేంద్రాలను కూసుమంచి మండల ఆర్ ఐ రాము, కూసుమంచి తహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మురళి,జూనియర్ అసిస్టెంట్ గువ్వల వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఓ మౌనిక,ఐ సి డి ఎస్ సూపర్వైజర్,ఉపేంద్రమ్మ ,మరో సూపర్వైజర్ రమాదేవి, లు పోలింగ్ బూతు కేంద్రాల్లోని సర్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. కూసుమంచి మండల తహసిల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ గువ్వల వెంకటేశ్వర్లు శనివారం మండలంలోని ఉడతల గూడెం, సంధ్య తండా ,కొత్తూరు, లాల్ సింగ్ తండా, పాలేరు, ఎర్రగడ్డ తండా, గురువాయిగూడెం గ్రామాల్లోని పోలింగ్ బూత్ కేంద్రాల్లో పర్యటించి ఇప్పటివరకు నమోదైన వివరాలు, ఇంకా మిగిలి ఉన్న వాటి గురించి క్షుణ్ణంగా వివరాలు తెలుసుకొని పర్యవేక్షించారు. ప్రక్రియలో ఓటర్ల నుంచి ఎదురవుతున్న సమస్యలని బి ఎల్ ఓ ల ద్వారా తెలుసుకొని వాటి పరిష్కారం కు పర్యవేక్షకులు గువ్వల వెంకటేశ్వర్లు తగు సూచనలు,సలహాలు చేశారు.




## విపత్తులపై అవగాహన సదస్సు

**టి మీడియా, జులై11, ఖమ్మం రూరల్:** ఖమ్మం రూరల్ మండలం బరుగూడెం గ్రామంలో మహ్మదీయ కాలేజీ విద్యార్థులు కు పకృతి విపత్తులైన వరదలు, భూకంపాలు, తుఫానులు, కొండచరియలు విరిగిపడటం మరియు రసాయన/రేడియోధార్మిక ప్రమాదాల వంటి అత్యవసర పరిస్థితుల్లో వేగంగా సహాయక చర్యలు ఎలా చేపట్టాలి అనేదానిపై ప్రత్యేకమైన డ్రిల్ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు అంతేకాకుండా రెస్క్యూ ఆపరేషన్లు కూలిపోయిన భవనాల శిథిలాల కింద ఉన్నవారిని వెతకడం, లోతైన నీటిలో పడిన యుక్తులను ఎలా కాపాడాలి. కొండచరియలు లేదా రైలు ప్రమాదాల సమయంలో శిథిలాల కింద ఉన్న మృతదేహాలను, మానవ అవశేషాలను పసిగట్టేందుకు వీలుగా ప్రత్యేక జాగిలాలకు (విపత్తుల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు ఎలా తరలించాలి అనే దానిపై కూడా ప్రత్యేకంగా వారి పద్ధతిలో విద్యార్థులకు ప్రాక్టికల్ గా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధికారి ఎండి ముజాహిదీన్ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల కు పకృతి విపత్తుల పై అవగాహన కల్పించడమే కాకుండా వారి యొక్క సమయస్ఫూర్తిని మరియు విజ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం ఉందని ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు సమాజంలో మంచి గుర్తింపును తెస్తుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సిబంది, బీటన్ సింగ్, సందీప్ రెడ్డి బి నాగరాజు జిల్లాఅరుణ కుమారి ప్రిన్సిపల్ డాక్టర్ వి యాదయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పూడికతీతతో పునరుజ్జీవం పొందిన బోర్లు..

### అప్పాయిగూడెంలో తాగునీటి సమస్యకు చెక్

**టీ మీడియా,జులై11,సింగరేణి(కారేపల్లి):** సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అప్పాయిగూడెం,తులిస్య తండా,భిక్య తండా గ్రామాల్లో శనివారం చేతి పంపుల పూడికతీత,ఫ్లషింగ్‌తో పాటు సమగ్ర మరమ్మతు పనులు చేపట్టినట్లు సర్పంచ్ దండు ప్రవీణ్ తెలిపారు.ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ పనులను నిర్వహించినట్లు పేర్కొన్నారు.దీర్ఘకాలంగా పూడిక పేరుకుపోవడం వల్ల నీటి సరఫరాలో ఏర్పడిన సమస్యలను దృష్టిలో ఉంచుకుని బోర్లకు ఫ్లషింగ్ నిర్వహించి,అవసరమైన మరమ్మతులు పూర్తి చేసినట్లు తెలిపారు.దీంతో బోర్లు మళ్లీ పూర్తిస్థాయిలో పనిచేస్తూ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చిందన్నారు.చాలా కాలంగా ఉన్న మంచినీటి ఇబ్బందులకు ఈ చర్యలతో గణనీయమైన ఉపశమనం లభించిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యరాణి,వార్డు సభ్యులు జర్పుల శాలి,వాంకుడోత్ రమేష్,అజ్మీరా మమత,మాలోత్ విజయ,బోర్ మెకానిక్ మోహన్‌రావు,గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.





## పేదల కన్నీళ్లు తుడవడమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**టీ మీడియా ,జులై 11,ఖమ్మం :** ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, పేదల కన్నీళ్లు తుడవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 129 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.35,91,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన మూడు కళ్యాణలక్ష్మి చెక్కులను శనివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని వేగంగా అందిస్తున్నామన్నారు. అలాగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన పొంగులేటి

**టి మీడియా, జులై11, ఖమ్మం రూరల్:** చింతపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరెంపుల వెంకటరత్నం – మంగమ్మ (మాజీ సర్పంచ్) లను పరామర్శించినలి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలోఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రం మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ మాజీ సర్పంచ్ ముత్యం చిన్న కృష్ణారావు , కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

